# Constitution Day Celebrated at Dravidian University

**తేది: 26.11.2018**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. సోమవారం వర్సిటీలోని అన్ని విభాగాల ముందు బోధన, బోధనేతర సిబ్బంది రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞను చేశారు. వర్సిటీ అకడమిక్ భవనం ముందు వర్సిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.పెంచులయ్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవమని, ప్రపంచంలోనే అదిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని నడిపిస్తున్న రాజ్యాంగం భారత రాజ్యాంగమన్నారు. అందుకేమన రాజ్యాంగం గొప్పదనాన్ని గుర్తుచేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటిచిందన్నారు. వివిధ కులాల, మతాల, సంస్కృతుల, ప్రాంతాల భారతీయులు శాంతియుతంగా జీవిస్తున్నారంటే అది రాజ్యాంగ ఫలమే అన్నారు. భారత రాజ్యాంగానికి 66 ఏళ్ళని, 1949 నవంబర్ 26న రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షులు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగ పరిషత్‌కు అందజేసిన భారత రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు అన్నారు. ప్రపంచ దేశ రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు మన రాజ్యాంగాన్ని డా.బి.ఆర్.అంబేద్కర్ గారు రచించారన్నారు. భారత రాజ్యాంగ రచనలో డా.బి.ఆర్.అంబేద్కర్ దార్శనీయకత నేటికీ సజీవంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ అకడమిక్ డీన్ ఆచార్య జి.ఎల్.నారాయణప్ప, డిప్యూటీ రిజిస్ట్రార్ డా.మాధవనాయుడు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




Vemana


BHAVAN


VEMANA BHAVAN